

కథా కౌముది

మెయిడ్ ఆఫ్ ఆనర్ ఇర్షాద్ జేమ్స్

ఆస్టిన్, టెక్సస్ లో ఆరోజు చాలా వేడిగా, తేమగా వుంది.

వివియన్ అప్పుడే వంటగది, బాత్రూంలు శుభ్రం చేసి, కార్పెట్‌ను వాక్యూమ్ చేసింది.

ఇంకా ఉదయం 11 గంటలే అయింది, కానీ ఆమె అప్పటికే బాగా అలసిపోయింది.

"నేను ఒక పనిమనిషిని వెతకాలి" అని వివియన్ తనలో తాను అనుకుంది.

ఆమె తన ల్యాప్‌టాప్ తెరిచి, నెక్స్ట్‌డోర్‌లో పనిమనిషి సేవల కోసం వెతుకుతూ, రివ్యూలు చదువుతూ బ్రౌజ్ చేయడం ప్రారంభించింది. ఆమెకు ఆల్మాస్ హౌస్‌కీపింగ్ సర్వీస్ ప్రకటన ఒకటి కనిపించింది.

వివియన్ తన సెల్ ఫోన్ తీసుకుని ఆల్మాకి కాల్ చేసింది.

★★★★★★ ★★★★★★

రెండు వారాల తరువాత:

రింగ్ డోర్‌బెల్ రింగ్ అయింది.

వివియన్ తలుపు తెరిచింది.

వివియన్ ఇంటి ముందు ఒక తెల్లటి టొయోటా మినీవ్యాన్ ఆగి ఉంది.

పనిమనిషి ఆల్మా ఆ మినీవ్యాన్ వెనుక నిలబడి, ఇల్లు శుభ్రపరిచే సామగ్రిని బయటకు తీస్తోంది.

ఆల్మా ఆ సామగ్రిని తీసుకుని లోపలికి వచ్చే వరకు వివియన్ తలుపు దగ్గరే వేచి వుంది.

"ప్లీజ్ కమ్ ఇన్" అంది వివియన్.

ఆల్మా లోపలికి అడుగుపెట్టి చుట్టూ చూసింది.

"నైస్ హౌస్" అంది ఆల్మా.

"థాంక్ యూ".

ఆల్మా తన శుభ్రపరిచే సామగ్రిని నేలపై పెట్టింది. ఆమె దగ్గర ఒక బకెట్, ఒక వాక్యూమ్, ఒక మాప్, కొన్ని స్పంజులు, కొన్ని క్లీనింగ్ ఏజెంట్లు, ఇంకా మరికొన్ని వస్తువులు ఉన్నాయి.

ఆల్మా తన హ్యాండ్‌బ్యాగ్‌ను సోఫా పక్కన ఉన్న చిన్న టేబుల్‌పై పెట్టింది. ఆ హ్యాండ్‌బ్యాగ్ బాగా పాతది. చిరిగిపోయి, మురికిగా ఉంది.

ఆల్మా హ్యాండ్‌బ్యాగ్ బయటి పాకెట్ లోఒక సెల్ ఫోన్ ఉంది. అది మోగడం మొదలు పెట్టింది.

ఆల్మా వివియన్ తో "ఎక్స్క్యూస్ మీ మేడమ్" అని ఫోన్ అందుకుంది.

ఆల్మా ఫోన్ లో స్పానిష్ భాషలో మాట్లాడింది. "హోలా. ఎస్తోయ్ ఓకుపాదో అహోరా. తే యమారే మాస్ టార్దే !" అని చెప్పి ఆమె ఫోన్ పెట్టేసింది.

వివియన్ ఆల్మాకు ఇల్లంతా చూపించింది. వంటగది, రెండు బెడ్రూములు, రెండు బాత్రూములు, లివింగ్ రూమ్, డైనింగ్ రూమ్.

ఆల్మా ఇల్లు శుభ్రం చేయడం మొదలుపెట్టింది.

ఆమె బాత్రూములు శుభ్రం చేయడం పూర్తి చేసి లివింగ్ రూమ్ లోకి వచ్చింది.

వివియన్ సోఫాలో కూర్చుని, తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఏదో వెతుకుతోంది. ఆమె బ్యాగ్ నుండి ఒక్కొక్కటిగా వస్తువులను బయటకు తీసి, కాఫీ టేబుల్‌పై పెట్టడం మొదలుపెట్టింది.

"డిడ్ యు లూస్ సమ్తింగ్ ?" అడిగింది ఆల్మా.

"మై కార్ కీస్, ఐ క్యాంట్ ఫైండ్ దెమ్ !" అంది వివియన్.

వివియన్ తన హ్యాండ్‌బ్యాగ్‌ను తలక్రిందులుగా తిప్పి, అందులోని వస్తువులన్నింటినీ కాఫీ టేబుల్ మీద పడేసింది.

చివరికి బ్యాగ్ నుండి కారు తాళాలు కింద పడ్డాయి.

"ఇట్సె బ్యూటీఫుల్ హ్యాండ్ బ్యాగ్ !" అంది ఆల్మా.

"యెస్, ఇట్సె లూయి వుయిటాన్. ఐ బాటిట్ ఇన్ ప్యారిస్" చెప్పింది వివియన్.

ఆ హ్యాండ్‌బ్యాగ్ పసుపు, నీలం, గులాబీ రంగులతో చాలా అందంగా వుంది.

"ఇట్ మస్ట్ బి వెరీ ఎక్స్పెన్సివ్", అంది ఆల్మా.

"యెస్" అని నవ్వింది వివియన్.

ప్రతి రెండు వారాలకు ఒకసారి ఇల్లు శుభ్రం చేయడానికి వస్తానని ఆల్మా ఒప్పుకుంది.

★★★★★★ ★★★★★★

ఒక రోజు సాయంత్రం, వివియన్ తను పనిచేసే ఆఫీసు నుంచి ఇంటికి తిరిగి వస్తోంది కారులో. కొద్దిసేపటికి, ఆమె I-35 హైవే పై రష్ అవర్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది.

ఆమె తన పనిమనిషి ఆల్మా గురించి, ఆమె తెచ్చుకున్న పాత, చిరిగిపోయి, మురికిగా ఉన్న హ్యాండ్‌బ్యాగ్ గురించి ఆలోచించడం మొదలుపెట్టింది.

"మే బి ఐ కెన్ బై హర్ ఎ న్యూ హ్యాండ్ బ్యాగ్," అని అనుకుంది. "బట్ లూయి వుయిటాన్ ఈజ్ టూ ఎక్స్పెన్సివ్. ఐ నీడ్ టు ఫైండ్ సమ్ తింగ్ చీపర్."

'ఫ్లీ మార్కెట్, ఎగ్జిట్ నౌ' అని రాసి ఉన్న ఒక బిల్‌బోర్డ్ కనపడింది వివియన్ కి.

ఆమె ఆ ఎగ్జిట్ తీసుకుని, ఫ్లీ మార్కెట్ దగ్గర తన కారుని పార్క్ చేసింది.

ఫ్లీ మార్కెట్ లో చాలా సేపు అటూ ఇటూ తిరిగింది వివియన్.

ఆమెకు చివరికి ఒక హ్యాండ్‌బ్యాగ్‌లు అమ్మే దుకాణం కనిపించింది.

వివియన్ కి తన సొంత లూయి వుయిటాన్ బ్యాగ్‌లాగే వున్న ఒక బ్యాగ్ కనపడింది. కానీ ఇది ఒక చౌకబారు నకిలీది. దానిపై 'LV' చిహ్నం కూడా ఉంది.

"మే బి ఐ కెన్ గివ్ హర్ దిస్ బ్యాగ్, అండ్ టెల్ హర్ ఇటీజ్ లూయి వుయిటాన్, షీ విల్ నెవర్ నో!" అని అనుకుంది.

వివియన్ ఆ నకిలీ లూయి వుయిటాన్ హ్యాండ్‌బ్యాగ్‌ని ఇరవై డాలర్లకి కొనింది.

★★★★★★ ★★★★★★

కొన్ని రోజుల తరువాత:

ఆల్మా ఇంటిని శుభ్రం చేసి, బయలుదేరడానికి సిద్ధమైంది.

"వెయిట్" అని, వివియన్ తన బెడ్రూమ్ లోకి వెళ్లి, ఒక కొత్త హ్యాండ్‌బ్యాగ్‌తో బయటకు వచ్చింది.

ఆమె దానిని ఆల్మాకి ఇచ్చి "దిస్ ఈజ్ ఫర్ యూ!" అనింది.

ఆల్మా చాలా సంతోషపడిపోయింది.

"వావ్, ఇటీజ్ లూయి వుయిటాన్!!" అంది ఆల్మా చాలా ఉత్సాహంగా.

"యెస్, హోప్ యు లైక్ ఇట్!", అంది వివియన్.

"ఐ లవ్ ఇట్, థాంక్ యూ సో మచ్!" అని ఉత్సాహంగా అంటూ ఆల్మా, ఇంటి నుండి బయటకు అడుగు పెట్టింది.

"యూ ఆర్ వెల్కమ్!" చెప్పింది వివియన్.

"అయాం గోయింగ్ టు మెక్సికో టు సీ మై ఫ్యామిలీ. ఐ విల్ బి బ్యాక్ ఇన్ త్రీ వీక్స్." అని వెళ్ళిపోయింది ఆల్మా.

★★★★★★ ★★★★★★

సుమారు ఒక నెల రోజుల తరువాత:

ఇంటిని శుభ్రం చేయడానికి అల్మా వస్తుందని వివియన్ ఎదురుచూస్తోంది.

కానీ అల్మా రాలేదు.

"మేబి షీ ఈజ్ సిక్," అనుకుంది వివియన్. "బట్ షీ షుడ్ హ్యావ్ కాల్డ్ అండ్ లెట్ మీ నో."

"ఓర్ మేబి షీ ఈజ్ డిలేడ్ ఎట్ సమ్వన్స్ హౌస్?" అని ఆలోచించడం మొదలుపెట్టింది.

వివియన్ తన ఫోన్ తీసుకుని అల్మాకి కాల్ చేసింది.

నాలుగు సార్లు రింగ్ అయి, వాయిస్ మెయిల్ కి వెళ్ళిపోయింది.

"డిడ్ షి గెట్ పిక్డ్ అప్ బై ICE అథారిటీస్?" అని వివియన్ ఆందోళన చెందడం మొదలుపెట్టింది.

★★★★★★ ★★★★★★

కొన్ని రోజుల తరువాత:

ఆల్మా ఇంకా రాలేదు.

వివియన్ తన ఇంటి ముందు కిటికీలోంచి బయటకి చూసి ఆశ్చర్యపోయింది.

వీధికి అవతల ఉన్న ఇంటి ముందు ఒక తెల్లటి టయోటా మినీవ్యాన్ ఆగి ఉంది.

ఆల్మా తన క్లీనింగ్ సామగ్రితో ఆ ఇంటి నుండి బయటకు వచ్చి, తన మినీవ్యాన్‌లో పెట్టుకుంటోంది.

వివియన్ వెంటనే తన ఇంటి ముందు తలుపు తెరిచి, ఆల్మా వైపు చేయి ఊపింది.

ఆల్మా వివియన్‌ని చూసింది, కానీ వెంటనే తన మినీవ్యాన్‌లోకి ఎక్కి వెళ్లిపోయింది.

వివియన్ ఆశ్చర్యపోయింది.

"ఈజ్ ఆల్మా వర్కింగ్ ఎట్ ద నెయిబర్స్ హౌస్ నౌ? వై డిడ్ షీ నాట్ కమ్ బ్యాక్ టు మీ?" అని అనుకుంది.

వివియన్ తన ఫోన్ తీసుకుని ఆల్మా నంబర్‌కి కాల్ చేసింది.

ఆల్మా ఫోన్ ఎత్తింది.

"హోలా !!" అంది ఆల్మా, స్పానిష్ భాషలో.

"ఆల్మా, దిసీజ్ వివియన్. వేర్ హ్యావ్ యూ బీన్? వై ఆర్ యూ నాట్ కమింగ్ టు క్లీన్ ద హౌస్??"

"---"

"ఆల్మా, ఆర్ యూ దేర్? వాట్ హ్యాపెండ్?" వివియన్ గట్టిగా అడిగింది.

కొద్దిసేపు నిశ్శబ్దం తర్వాత, ఆల్మా చెప్పింది: "ఐ నీడెడ్ సం ఎక్స్ట్రా మనీ ఫర్ మై ఫ్యామిలీ టు బై ఫ్లైట్ టికెట్స్ టు మెక్సికో. ఐ ట్రైడ్ టు సెల్ ద లూయి వుయిటాన్ బ్యాగ్ అట్ ద పాన్ షాప్ ఆన్ పార్మర్ లేన్. దే టోల్డ్ మీ ఇటీజ్ ఎ చీప్ ఫేక్!!", అని ఫోన్ పెట్టేసింది.

కొన్ని గంటల తరువాత, వివియన్ సోఫాలోంచి లేచి వంటగదిని శుభ్రం చేయటం మొదలు పెట్టింది.

COMMENTS